# బాపట్ల జిల్లా వార్త

## పిజిఆర్ఎస్‌కు 7 అర్జీలు




**రేపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఏడుగురు అర్జీలు అందజేశారు. రాజుకాల్వ, నల్లూరిపాలెం, పెదపులివర్రు, పెదమట్లపూడి, పోటుమెరక, రేపల్లె ప్రాంతాలకు చెందిన సమస్యలు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో బి.శ్రీదేవి మాట్లాడుతూ అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం



**నిజాంపట్నం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపట్నంకు వచ్చే పాదచారుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగమని విశ్రాంత ఉపాధ్యాయుడు కర్రి హరినాథ్ అన్నారు. సోమవారం నిజాంపట్నం మెయిన్ బజార్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ పెళ్ళూరి సీతారామాంజ నేయులు, స్వర్గీయ పద్మావతిల జ్ఞాపకార్థం పెళ్ళూరి కుటుంబ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు(బాబు), బసవరాజు, గౌరీశంకర్ పాల్గొన్నారు.

# పీవీపాలెం పిహెచ్‌సీకి సేవా సేతు చేయూత

### -రూ. 4.67 లక్షల విలువైన పరికరాలు వితరణ -ఆర్.ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల, ఏప్రిల్ 13. ప్రభాతవార్త :** సామాజిక బాధ్యతతో దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి సహకరించడం అభినందనీయమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం పి.వి.పాలెం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (పిహెచ్‌సీ)లో "బాపట్ల సేవా సేతు కార్యక్రమం ద్వారా దాతలు సమకూర్చిన ఆర్.ఓ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి సహాయకులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "సేవా సేతు యాప్ ద్వారా ఇప్పటికే అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులను దాతల సహకారంతో అందజేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌కు చెందిన డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రతినిధి జి. సత్యనారాయణ రాజు సౌజన్యంతో సుమారు రూ. 4,67,925 విలువైన పరికరాలను సీహెచ్‌సీకి అందజేశారు. ఇందులో రూ. 3.30 లక్షల విలువైన ఆర్.ఓ ప్లాంట్‌తో పాటు, రూ. 87,150 విలువైన 10 వెయిటింగ్ బెంచీలు, రూ. 17,700 విలువైన 5 బెడ్ సైడ్ లాకర్లు, రూ. 33,075 విలువైన 5 ఆఫీసు టేబుళ్లు ఉన్నాయి. రోగులకు మెరుగైన సేవలందించేందుకు ఈ పరికరాలు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం దాతలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఎస్. విజయమ్మ, ఇన్‌ఛార్జ్ డీసీహెచ్ఎస్ డాక్టర్ కె. సిద్ధార్థ, దాతలు జి. సత్యనారాయణ రాజు, ఏ.వి. రమణ రాజు, ఎం. రేఖ, జి. నాగరాజు పాల్గొన్నారు. అలాగే వైద్యులు కె. లక్ష్మి శ్రావణి, బి. సునీల్ కుమార్, కె. లిఖిత, జి. రామాదేవి, కమిటీ సభ్యులు బి. శ్రీనివాసరావు, బి. శివరామరాజు, జి. మురళీకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలి : జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

రేపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:పోలీసులు జరిమానా విధిస్తారనే ఆలోచనతో కాకుండా మీ కోసం మీ కుటుంబం ఎదురు చూస్తుంటుందనే వాస్తవాన్ని విస్మరించకుండా ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ చెప్పారు. సోమవారం రేపల్లె పట్టణంలో అంకమ్మచెట్టు సెంటర్, రింగురోడ్, మున్సిపల్ ఆఫీస్ మీదుగా తాలూకా సెంటరు వరకు హెల్మెట్ ధరించిన 120 మంది




పోలీసులతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించి రహదారి ప్రమాదాలు తగ్గించడమే శిరోరక్ష-ప్రాణరక్ష కార్యక్రమం ప్రధాన ఉద్ధేశ్యమన్నారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో 37 శాతం మృతిచెందితే ప్రస్తుత సంవత్సరంలో 32 శాతం మంది మరణించినట్లు ఎస్పీ వెల్లడించారు. ద్విచక్రవాహనాలపైనే 30-35 శాతం మంది మృతి చెందారని తెలిపారు. హెల్మెట్ ధరించనందున ప్రమాద సమయంలో తలకు బలమైన గాయాలై మృతి చెందారన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 50 ద్విచక్ర వాహన ర్యాలీలు, 159 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలోని పోలీస్ సిబ్బందితో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు. ఏప్రిల్ 16వ తేదీ నుండి హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారు విధిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. నో హెల్మెట్, నో ఫ్యూయల్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. పెట్రోల్ బంకులలో హెల్మెట్ ధరించినవారికి మాత్రమే పెట్రోల్ పోయాలనే నిబంధన తీసుకువస్తున్నామని చెప్పారు. లక్షల రూపాయలు ఖర్చుచేసి వాహనాలను కొనుగోలు చేసి కేవలం రూ.1000-1500 విలువచేసే హెల్మెట్‌ను కొనకపోవడం ప్రాణాలతో చెలగాటమాడటమేనని ఆయన తెలిపారు. యువత, విద్యార్థులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. సామాజిక మార్పులో మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**రేపల్లె పిజిఆర్ఎస్‌కు 28 అర్జీలు..**

రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్ సముదాయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర సమస్యలకు సంబంధించి పరిష్కారం కోరుతూ 28 అర్జీలను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌కు అందజేశారు. జిల్లా ప్రధాన కార్యాలయంలో 31 అర్జీలు అందాయని, సోమవారం నాటి పిజిఆర్ఎస్‌కు అందిన మొత్తం 59 అర్జీలను నిర్ణీత గడువులో పరిష్కరిస్తామని ఎస్పీ వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులో నిర్వహించేందుకు ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కేంద్రంలో



నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో జిల్లా కేంద్రంలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుంటుందని స్పష్టం చేశారు.

**పోలీసులు ఆదర్శంగా నిలవాలి..**

రహదారుల భద్రత, ప్రజల ప్రాణాల రక్షణకు సంబంధించి జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో, జాతీయ రహదారులకు సమీపంలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ అధికారులు, సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశించారు. హెల్మెట్ వినియోగాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను అమలు చేయాల్సిన పోలీస్ సిబ్బంది కూడా విధిగా హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ప్రజలకు ఆదర్శవంతంగా నిలవాలని ఆయన ఆదేశించారు. నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందనే వాస్తవాన్ని గ్రహించి ప్రజలను చైతన్యపర్చాలని చెప్పారు. హెల్మెట్ ధరించి వాహనాలను నడిపేవారిని అభినందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, సిపిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

# పర్యాటకుల ప్రాణాలతో చెలగాటమా.?

**సూర్యలంకలో గజ ఈతగాళ్ల తొలగింపు దుర్మార్గం**
**నిధుల సాకుతో రక్షణ గాలికి వదిలేస్తారా?**
**సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య ధ్వజం**

**బాపట్ల, ఏప్రిల్ 13. ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన సూర్యలంక బీచ్‌లో పర్యాటకుల రక్షణను ప్రభుత్వం గాలికొదిలేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య మండిపడ్డారు. బీచ్‌లో పర్యాటకుల ప్రాణాలను కాపాడే 15 మంది గజ ఈతగాళ్లను అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. సోమవారం బాపట్లలోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅడవి గ్రామ పంచాయతీలో నిధుల కొరత ఉందనే సాకుతో గజ ఈతగాళ్లను తొలగించడంపై గంగయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సూర్యలంకలో సరైన రక్షణ లేక ఎంతో మంది పర్యాటకులు సముద్రంలో మునిగి ప్రాణాలు కోల్పోయారన్నారు. అటువంటి పరిస్థితులు మళ్లీ రావాలా?" అని ఆయన ప్రశ్నించారు. ఒకవైపు



వందల కోట్లతో రిసార్టులు, వెల్నెస్ సెంటర్లు కడతామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో పర్యాటకుల ప్రాణాలకు భరోసా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తొలగించిన 15 మంది గజ ఈతగాళ్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు.

వారికి పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. గజ ఈతగాళ్ల బాధ్యతను పంచాయతీలకు వదిలేయకుండా, పర్యాటక శాఖే నేరుగా శాశ్వత ప్రాతిపదికన వారిని నియమించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, పర్యాటకుల భద్రత దృష్ట్యా సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని గంగయ్య హెచ్చరించారు.

# ప్రభుత్వమే మొక్క జొన్న,జొన్న దిగుబడులను కొనాలి




**కొల్లిపర, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జొన్న,మొక్క జొన్న కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో దావులూరు అడ్డరోడ్ నుండి కొల్లిపర మండల రెవెన్యూ కార్యాలయం వరకు ఈ నెల 15వ తేదీ ఉదయం 9 గంటలకు నిరసన యాత్ర చేపడుతున్నందున మండలంలోని రైతులు పాల్గొనాలని బికెఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొండా కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాకు రూ.2400, జొన్నకు క్వింటాకు రూ.3699 మద్దతు ధర ప్రకటించిందన్నారు. బహిరంగ మార్కెట్‌లో రైతులు మొక్కజొన్న క్వింటాకు రూ.1700, జొన్న క్వింటా రూ.1900 విక్రయించుకుని తీవ్రంగా నష్టపోతున్నందున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నాయకులు వంగా సాంబిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, భీమవరపు బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పనుల కోసం రూ.1.38 కోట్లు మంజూరు : ఎంపిడివో విజయలక్ష్మి

కొల్లిపర, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:కొల్లిపరం మండలంలోని పది గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనుల కోసం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1 కోటి 38 లక్షల 52 వేల 734 నిధులు మంజూరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వి.విజయలక్ష్మి వెల్లడించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని చెప్పారు. అత్తోట గ్రామంలో 4 పనుల నిర్వహణకు రూ.4 లక్షల 25 వేల 482, జెముడుబాడులో 3 పనులకు రూ.11 లక్షల 70 వేల 615, దావులూరులో 2 పనులకు రూ.లక్షా 99 వేల 481, దావులూరిపాలెంలో 2 పనులకు రూ.7 లక్షల 91 వేల 044, హనుమాన్‌పాలెంలో 5



పనులకు రూ.10 లక్షల 90 వేల 693, కుంచవరంలో 9 పనులకు రూ.15 లక్షల 29 వేల 639, మున్నంగిలో 14 పనులకు రూ.38 లక్షల 92 వేల 026, సిరిపురంలో 3 పనులకు రూ.12 లక్షల 61 వేల 778, తూములూరులో 2 పనులకు రూ.10 లక్షల 58 వేల 007, వల్లభాపురంలో 8 పనులకు రూ.24 లక్షల 36 వేల 029 నిధులు మంజూరైనట్లు ఎంపిడివో విజయలక్ష్మి వివరించారు. అధిక సంఖ్యలో కూలీలు ఉపాధిహామీ పథకం పనులలో పాల్గొనాలని ఆమె కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ మాసాంతానికి ఉపాధిహామీ పథకం పనులు పూర్తికావాల్సి ఉందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపిడివో భార్గవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని సత్కరించిన రేపల్లె చైతన్య వేదిక



**రేపల్లె, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలో శిరోరక్ష-ప్రాణరక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసలు పొందిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌ను సోమవారం రేపల్లెలో చైతన్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైతన్యవేదిక ఛైర్మన్ కొండపల్లి వెంకటేశ్వరరావు, రేపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వాగోలు బాబూరావులు అభినందించారు. పోలీసులు నిబద్ధతతో పనిచేస్తున్నందున ప్రజలు బాధ్యతతో వ్యవహరిస్తూ పోలీసులకు సహకరించాలని వారు కోరారు. నీతి నిజాయితీతో విధులను నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచిపేరు తెస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, రేపల్లె టౌన్ సిఐ మల్లికార్జునరావు, ఎ.మోషె, కనపర్తి వెంకయ్య, ఆర్.శ్రీనివాసరావు, డి.రాబర్ట్, లాభా తదితరులు పాల్గొన్నారు.

# సూర్యా శిల్పశాలలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాల ప్రదర్శన



**తెనాలి మున్సి పాలిటీ ఏప్రిల్13(ప్రభాతవార్త):** శిల్పకళా తయారీలో జాతీయస్థాయిలో పేరుగాంచిన తెనాలి పట్టణానికి చెందిన సూర్య శిల్పశాల వారు నేడు మరో అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరించారు. సూర్య శిల్ప శాల అధినేత కాటూరి వెంకటేశ్వరరావు ఆయన తనయుడు కాటూరి రవిచంద్ర ఆధ్వర్యంలో, ఏప్రిల్ 14 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బిఆర్.అంబేద్కర్ విగ్రహాలు సూర్య శిల్పశాలలో రూపుదిద్దుకొని ఆంధ్రప్రదేశ్ లోని గుడివాడ, నాయుడుపేట, అనంతపురం, మేదరమెట్ల, కావలి, హనుమాన్ జంక్షన్, రైల్వే కోడూర్ వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించటానికి తరలించనున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలతో పాటు పలువురు ప్రముఖుల విగ్రహాలు, జాతీయ అంతర్జాతీయ నేతల కాంస్య విగ్రహాలు, ఫైబర్ విగ్రహాలు రూపొందించడంలో సూర్య శిల్పశాల శిల్పులు అందవేసిన చేయి. వీరు తయారు చేసిన విగ్రహాలకు దేశావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రతిష్ఠించబడ్డాయి.

## కోట్ల హృదయాలను పులకింపచేసిన స్వరవిప్లవం ఆశాభోంస్లే

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** భారతీయ చలనచిత్ర సంగీత యవనికపై 8దశాబ్దాల పాటు అప్రతిహత సామ్రాజ్యాన్ని ఏలి తన గాత్రంతో కోట్ల హృదయాలను పులకింపచేసిన స్వరవిప్లవం ఆశాభోంస్లే అని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో ఆశాభోంస్లే కి నివాళులర్పిస్తూ




జరిగిన కార్యక్రమంలో పలువురు గాయనీ గాయకులు పాల్గొని భారతీయ చిత్రసీమ భర్తీ చేయలేని ఓ స్వరాన్ని కోల్పోయిందని నివాళులర్పించారు. అవగాహన సంస్థ సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ భోంస్లే గాత్రం తరతరాలపాటు అనేక రకాల భావోద్వేగాలను పలికిస్తూ భారతీయ సినిమాకు ప్రత్యేకంగా నిలిచిందన్నారు. కళాపోషకురాలు వి.వెంకాయమ్మ మాట్లాడుతూ ఆశాభోంస్లే మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటని ఆమె అద్భుతమైన ప్రస్థానం భారతీయ సంగీతంలో ఒక శకానికి నిర్వచనం అన్నారు. ఈ సందర్భంగా ఆశాభోంస్లే తెలుగులో పాడిన "ఇది మౌనగీతం", "జీవితం సప్తసాగర గీతం" పాటలను గాయనీ గాయకులు హైమా, రజని, పార్వతీలు ఆలాపించారు.

## ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి నాటకోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు, గౌరవాధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక మరియు సంస్కృతి సమితి వారి సౌజన్యంతో ఏప్రిల్ 15నుంచి



17వ రకు మూడు రోజులపాటు నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు డి.తిరుమలేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నడింపల్లి వేంకటేశ్వరరావు ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి రోజు తెలుగు నాటక రంగ పురస్కార ప్రధానం, నీకంటే సీన్ లేదులే హాస్యనాటిక, రెండవ రోజు ప్రత్యేకంగా డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబుకు విశ్వకళా సారధి బిరుదు ప్రధానం, ప్రజాదీనం వ్యంగ్య నాటిక మరియు ఉంగరపు వేళ్ళు నాటిక, చివరిరోజు సరిగామాపాప హాస్యనాటిక, మరో పుత్తడిబొమ్మ నాటిక ప్రదర్శితమవుతాయని, కళాభిమానులు, కళాకారులు విశేషంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలి

**గుంటూరు విద్య ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ఖిఖిబాబాసాహెబ్ఖిఖి గా ఆయన ప్రపంచ ప్రసిద్ధి పొందారు. మంగళవారం అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా దళితవాడలలో జరుపుకోవాలని ఆయనకు ఘన నివాళులు అర్పించాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధర్మశాస్త్రపండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నాయకుడు అని కొనియాడారు. స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి , స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, ధర్మ రీత్యా బౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త , గొప్ప ఆంత్రోపోలజిస్ట్, చరిత్రకారుడు, అందర్నీ ఆకట్టుకొనే ప్రసంగికుడు, రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, , బౌద్ధ ధర్మ పునరుద్ధరణకర్త గా భారతదేశ సామాజిక సాంఘిక అభివృద్ధిలో ఆయన సేవలు ఎనలేనివి అన్నారు. బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, కటిక బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను అత్యంత ఘనంగా దళితవాడలలో జరుపుకొని ఘన నివాళులు అర్పించుకోవాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన మహౌం అనే ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్ మరియు భీమాబాయ్ దంపతుల 14 వ మరియు చివరి సంతానంగా జన్మించారని ఆయన తెలిపారు. ఆ మహనీయుని సేవలను గుర్తుకు తెచ్చుకొని ప్రతి దళితుడు ఆయనకు ఘన నివాళులర్పించాల్సిన అవసరం ఉందని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.



## ఇస్రో యువికా యంగ్ సైంటిస్ట్‌గా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని జ్యోతిర్మయి ఎంపిక

**గుంటూరు విద్య ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా ఇస్రో వారు నిర్వహించే యువికా యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం కు జిల్లా పరిషత్ హైస్కూల్, వేములూరుపాడు విద్యార్థిని ఇర్ల జ్యోతిర్మయి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. దీనికి గైడ్ టీచరుగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వి ఎస్ రామాంజనేయులు వ్యవహరించారు. ఈ విద్యార్థిని గతంలో పూణే లోని జాతీయస్థాయి జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిషన్, స్పేస్ క్విజ్, స్కౌట్స్ అండ్ గైడ్స్ మరియు గేమ్స్ లో రాణించడం వల్ల ఈ విద్యార్థిని ఇస్రో వారి యువిక యంగ్సైటిస్ట్ ప్రోగ్రాం ఎంపికై, మే 11 22 శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ లో జరిగే యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంలో పాల్గొంటుందని గైడ్ టీచర్ వి ఎస్ రామాంజనేయులు తెలిపారు. జ్యోతిర్మయిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య , గ్రామ పెద్దలు అభినందించారు. గుంటూరు జిల్లా నుంచి ఎంపికైనందుకు జిల్లా డీఈవో సలీం భాష, డీఎస్ఓ గౌస్ మీరా తదితరులు అభినందనలు తెలియజేశారు.



# 90 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు




**గుంటూరు విద్య ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఆటోమోటివ్ కాంపోనెంట్స్ తయారీ తయారీ రంగంలో ప్రముఖ సంస్థ ఎస్.ఎల్ లూమాక్స్ ఇటీవల తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో భారీ సంఖ్యలో 90 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆనందదాయకమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ. 2.2 లక్షల వార్షిక వేతనం కల్పించడంతో పాటు, ఇంటర్న్‌షిప్ కాలంలో నెలకు రూ.18,000 స్టైపెండ్ అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సోమవారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే తమ లక్ష్యమని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాల శిక్షణల ఫలితంగానే క్యాంపస్ నియామకాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో మంచి అవకాశాలు పొందుతున్నారని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణప్రసాద్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్.ఎల్ లూమాక్స్ ప్రాంగణ ఎంపికలో ఈ సి ఈ విభాగం నుండి 54 మంది, ఈ ఈ ఈ విభాగం నుండి 34 మంది, మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 7 గురు విద్యార్థులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జ్‌లు విద్యార్థులను అభినందించారు.

# డ్రగ్స్ కేవలం ఆరోగ్య సమస్య కాదు..జాతీయ భద్రతా సమస్య..

**-ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఐపీఎస్**

**-విజ్ఞాన్స్‌లో డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కోసం దండి మార్చ్ 2.0 అవగాహనాయాత్ర**

**పొన్నూరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** డ్రగ్స్ కేవలం ఆరోగ్య సమస్య లేదా నేర సమస్య మాత్రమే కాకుండా, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు అని ఈగల్ ఐజీ ఆకే రవి కృష్ణ, ఐపీఎస్ స్పష్టం చేశారు. డ్రగ్స్ ద్వారా వచ్చే డబ్బు ఉగ్రవాద సంస్థలకు చేరి దేశానికి హానికరంగా మారుతోందని హెచ్చరించారు. దీనిని నార్కో టెర్రరిజం గా అభివర్ణించారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి



విజ్ఞాన్స్ యూనివర్సిటీలో, వైబ్రెంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఆధ్వర్యంలో ఈగల్ టీమ్ సహకారంతో డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్-దండి మార్చ్ 2.0పేరుతో నిర్వహిస్తున్న 1000కిలోమీటర్ల సైకిల్ యాత్ర 8వ రోజు విజ్ఞాన్ యూనివర్సిటీకి చేరుకొంది. ఈ యాత్ర ఏప్రిల్ 6న తిరుపతి నుండి విశాఖపట్టణం వరకు సాగుతోందన్నారు. డ్రగ్స్ నిర్మూలనా లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ అవగాహనా కార్యక్రమంగా ఈ దండి మార్చ్ 2.0నిర్వహించబుతోంది. ది గ్రేటెస్ట్ డ్రగ్ ఫ్రీ మార్చ్ ఆన్ ఎర్త్ అనే సందేశంతో యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచేందుకు ఈ యాత్రను ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నారు. డ్రగ్స్ నిర్మూలనకై మా ప్రయత్నం మన దేశభవిష్యత్ కోసం అనే నినాదంతో యాత్ర కొనసాగుతోంది. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్‌లావు రత్తయ్య కలిసి ఆవిష్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకే రవికృష్ణ మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే ప్రతి వ్యక్తి డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా కనిపించినా యువత భయపడకుండా వెంటనే సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, మద్యం, పొగాకు వంటి అలవాట్లకు ప్రేరేపించే వారు నిజమైన స్నేహితులు కారని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సామాచారం ఎక్కడైనా తెలిసిన వెంటనే 1972హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. త్వరలో అనామకంగా ఫిర్యాదు చేసే ప్రత్యేక యాప్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఏఎస్పీ స్వరూపరాణి, తెనాలి డీఎస్పీ జనార్ధనరావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు తర్వాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు : కేసన శంకరరావు

**మంగళగిరి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన తొలినాటి నుండి 34 శాతం రిజర్వేషన్లు బీసీలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పార్టీ అధికారంలో ఉన్న కల్పించాయి.ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రస్తుత ప్రభుత్వం ఎంత శాతం కల్పిస్తుందనేది తేల్చిన తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ నివేదిక ద్వారా నిర్ధారించిన 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇటీవలి పంచాయితీ మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం సీలింగు కారణంగా కల్పించలేకపోయిందన్నారు. అందుచేత ఆ రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలంగాణ బీసీలు శంకిస్తున్నారు. మండల్ కమిషన్, మురళీధర రావు కమిషన్లు బీసీల జనాభా 52 శాతం ఉన్నారని తమ నివేదికలో స్పష్టం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం 27 ,రాష్ట్ర ప్రభుత్వం 25 మాత్రమే రిజర్వేషన్లను విద్యా ఉద్యోగ రంగాల్లో కల్పిస్తూ దశాబ్దాలుగా బీసీలను సామాజిక అన్యాయానికి గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు 50 శాతం సీలింగును



సాకుగా చూపిస్తున్నాయి తప్ప,ఆ అక్రమ రాజ్యాంగ వ్యతిరేక సీలింగును ఎత్తివేయించడానికి అన్ని ప్రభుత్వాలు నిరాకరిస్తున్నాయన్నారు. మరోవైపు ఆదిపత్య కులాలకు ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, మొత్తం రిజర్వేషన్లను 50 శాతాన్ని మించి 60 శాతానికి పెంచాయన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలంటే 50 శాతం అక్రమ సీలింగును రద్దు చేయడం తప్ప మరో మార్గమే లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సీలింగు రద్దు విషయమై ఏమి చర్యలు తీసుకుంటుంది అనే అంశం పైన ఏమీ మాట్లాడకుండా మౌనం వహించడానికి బీసీ ప్రజలు గమనిస్తున్నారు. ఈ విషయమే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 50 సీలింగ్‌ను రద్దు పరచటానికి ఎలాంటి నిర్దిష్టమైన చర్యలు చేపడుతుందో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిసి మండల్ జన్మదినం సందర్భంగా పలువురు బీసీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంచుకుంటూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని మండల్ కు ఘనంగా నివాళులర్పించారు.

# కెఎల్‌యులో ఘనంగా ఐఓటి ఎక్స్‌పో 2026

**తాడేపల్లి,ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని ఫస్ట్ ఇంజనీరింగ్ విభాగం (ఎఫ్ఇడి), బేసిక్ ఇంజనీరింగ్ సైన్సెస్-2 (బిఇఎస్-11) విభాగం ఆధ్వర్యంలో ఫండమెంటల్స్ ఆఫ్ ఐఓటి అండ్ సెన్సార్స్ (25ఈసి1203) కోర్సులో భాగంగా ఐఓటి టెక్ ఎక్స్‌పో-2026ను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం సి బ్లాక్ లాబీలో జరిగింది.విద్యార్థులు ఐఓటి



ఆధారిత స్మార్ట్ హోమ్ సిస్టమ్స్,ఆటోమెటిక్ కంట్రోల్ సిస్టమ్స్,స్మార్ట్ వ్యవసాయం,ఆరోగ్య సేవల కోసం ఐఓటి పరికరాలు,పర్యావరణ మానిటరింగ్ సిస్టమ్స్ వంటి పలు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ ఎక్స్‌పోలో మొత్తం 120ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు.విద్యార్థులు రూపొందించిన సాంకేతిక నమూనాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు,ఎఫ్ఈడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్,ఎఫ్ఈడి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి,విభాగాధిపతి డాక్టర్ పి.ఎన్.వి.సుబ్రహ్మణ్యం ప్రారంభించి,విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందిస్తూ భవిష్యత్తులో ఐఓటి రంగంలో మరిన్ని ఆవిష్కరణలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారథి వర్మ మాట్లాడుతూ రానున్న కాలంలో ఐఓటి ఆవిష్కరణలు సమాజానికి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.కార్యక్రమంలో విసి సారధివర్మ తో పాటు ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకటరామ్,డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,ఎఫ్ఈడి డైరెక్టర్ డాక్టర్ ఎ.జగదీష్‌లు ఎక్స్‌పోను సందర్శించి విద్యార్థులు రూపొందించిన అన్ని ప్రాజెక్టులను పరిశీలించి,విద్యార్థులు అభినందించారు.ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రాజెక్టుల వివరాలను అధ్యాపకులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**

**పొన్నూరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** యువత డ్రగ్స్‌కు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ వద్దు బ్రో రాష్ట్ర వ్యాప్త సైకిల్ యాత్ర తిరుపతి నుండి విశాఖపట్టణం వరకు సాగుతూ సోమవారం పొన్నూరు పట్టణానికి వచ్చింది. ఈ యాత్రకు పొన్నూరు అధికారులు, నాయకులు, కార్యకర్తలు స్వాగతం




పలికారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ రమేష్‌బాబు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలన్నారు.పరిశుభ్రతతో పాటు సామాజిక బాధ్యతగా ఈ వ్యసన నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో అనే నినాదంతో సాగుతున్న ఈ యాత్ర ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఈ సైకిల్ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు, నన్నపనేని బాలకృష్ణ, మయూరి అబ్దుల్లా, లియాఖత్, నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయండి

**-మాజీ ఉప సభాపతి కోన రఘుపతి**

**పొన్నూరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఉప సభాపతి కోన రఘుపతి సూచించారు. వైకాపా పట్టణాధ్యక్షుడిగా నియామకమైన షేక్ అబ్దుల్ నాజర్, టీము మర్యాదపూర్వకంగా కోన రఘుపతిని కలిశారు. ఈ



సందర్భంగా కోన రఘుపతి వారితో కొద్దిసేపు పార్టీ స్థితిగతుల గురించి, కూటమి ప్రభుత్వం గురించి ప్రజలు ఏమనుకొంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారని, అయితే చేసింది ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ క్యాడర్ అంతా వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైకాపా అధికారంలోకి వచ్చేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలన్నారు. ఈసారి పార్టీకి పనిచేసిన కార్యకర్తలను న్యాయం చేయడంపై జగన్మోహనరెడ్డి దృష్టి పెడతారన్నారు. రఘుపతిని కలిసినవారిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పీజీఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు**

పొన్నూరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన



పిజిఆర్ఎస్ కార్యక్రమా నికి ఒక్క అర్జీ మాత్రమే వచ్చిందన్నారు. ప్రజలు పిజీఆర్ఎస్‌ను ఉపయోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భాజపా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చిలకపాటి

పొన్నూరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులును నియమిస్తూ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తుంగా యశ్వంత్ ఉత్తర్వులు జారీ చేశారు. చిలకపాటి బిజెపి విధి విధానాలను అనుసరిస్తూ పార్టీ



అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించింది. ఈ సందర్భంగా చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులును కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, పరాశరం రంగవల్లి, గోవాడ వెంకటకృష్ణారావు, ఆరె వెంకట్రావు, పూల సుబ్రహ్మణ్యం తదితరులు అభినందించారు.

# నేడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నేడు ఉదయం గం. 10లకు గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ రోడ్డు వద్దగల ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ బలసాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ నేతలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ..దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయులు, భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాॱబాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి



సందర్భంగా, పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.అలాగే నేటి ఉదయం గం.10:30 ని.లకు ప్రత్తిపాడు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్దగల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కూడా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావున నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మరియు అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, డివిజన్ స్థాయిలోని వివిధ హోదాల్లో ఉన్నవారు మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**మొక్కజొన్నను మద్దతు ధరకు కొనాలని పెదనందిపాడులో**

# రైతు,కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**పెదనందిపాడు ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పలువురు రైతులు సోమవారం పెదనందిపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు లు మాట్లాడుతూ మొక్కజొన్న ను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్న డిమాండ్ చేస్తూ రైతు సంఘాల పిలుపు మేరకు సోమవారం రాష్ట్రంలోని మండల, జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు, వినతి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న ను రైతులు సాగు చేసి, ఎకరాకు 30 40 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించారు. క్వింటాల్ మొక్కజొన్న కు ప్రభుత్వం 2,400 రూపాయలు కనీస మద్దతు ధర గా ప్రభుత్వం ప్రకటించింది. ఆ రేటుకు కొనేవారెవరూ లేరు. మొక్కజొన్న కనీస మద్దతు ధర క్వింటాకు 2,400 ఉంటే బయట మార్కెట్లో దళారులకు 1,500 నుండి 1,700 కి అమ్ముకుంటూ, ఎకరానికి 3040 వేల రూపాయలు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు రాక, అప్పుల్లో కూరుకుపోయి రైతులు కష్టాల్లో ఉన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించక పోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర 2,400 ధర కల్పించాలని రైతులందరూ కోరుతున్నారన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి క్వింటాల్ మొక్కజొన్న ను ప్రభుత్వం ప్రకటించిన రూ. 2,400 కు




కొనాలి.విదేశీ దిగుమతులను ఆపి రైతులను రక్షించాలని కోరారు. కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు.ధర్నా కార్యక్రమం అనంతరం గ్రీవెన్స్ ఇంచార్జ్ స్వామి రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు రాజేంద్ర, రైతు సంఘం నాయకులు పోపూరి సుధీర్, కొల్లా సురేష్ .కొల్లా ఏడుకొండలు, తమలపాకుల ఆనందరావు, పి భువనేశ్వరి, పలు ప్రాంతానికి విచ్చేసిన రైతు సోదరులు పాల్గొన్నారు.

# జనగణనకు రంగం సిద్ధం : తహశీల్దారు

**కాకుమాను ఏప్రిల్ 13,(ప్రభాతవార్త) :** దేశం లో మొదటి సారి పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనున్న ఈ ప్రక్రియ ది.01.05.2026 నుండి ది. 30.05.2026 వరకు జరుగుతుందని మండల తహశీల్దార్ బి. వెంకటస్వామి సోమవారం తెలిపారు . తహశీల్దార్ మాట్లాడుతూ జనగణన లో భాగంగా మొదట దశలో ఇళ్ళు, కుటుంబాలు మాత్రమే లెక్కిస్తారు. తదుపరి 2027 వ సంవత్సరములో జనాభా లెక్క జరుగుతుంది. రెవిన్యూ గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని ఇళ్లను, కుటుంబాలను వేర్వేరుగా లెక్కిస్తారు. ప్రతి ఇంటికి ఒక నంబరు కేటాయిస్తారు. ప్రజలు నివసించని వాణిజ్య గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలకు కూడా నెంబరు ఇవ్వబడుతుంది.ఇందుకు గాను కాకుమాను మండలమునకు సంబంధించి 73 ఇ.బి. లకు, 9 మంది సూపర్ వైజర్ లను, 73 మంది ఎన్యూమరేటర్ల ను మరియు 8 మందిని రిజర్వు గా నియమించటం మైనది. జనగణన కు సంబంధించి సూపర్ వైజర్ లకు మరియు ఎన్యూమరేటర్ల కు రెండు విడతలలో ట్రైనింగ్ ఇవ్వబడుతుంది. మొదటి విడతగా 40 మందికి 15.04.2025 ను 17.04.2026 10.00 నుండి 5.00 గంటల వరకు జరుగుతుంది. రెండో విడత 40 మందికి 21.04.2025 ను 23.04.2026 మూడు రోజులు ఉదయం 10.00 గంటల నుండి 5.00 గంటల వరకు జరుగుతుంది. మే మాసం 01.05.2026 నుండి ది. 30.05.2026 వరకు ఇళ్ళు మరియు కుటుంబాల లెక్కింపు జరుగుతుంది. ప్రజలు వివరాలు ఇస్తే చాలని ఆధార్, పాన్ కార్డు తదితర ఆధారాలు సమర్పించ వలసిన అవసరం లేదు. కుటుంబానికి వంట గదిని ప్రామాణికంగా తీసుకోవటం జరుగుతుంది. ఒక ఇంట్లో తల్లి దండ్రులు, అన్నదమ్ములు కలసి ఉన్నప్పటికీ, వేర్వేరుగా వంట గదులు ఉంటేనే వేర్వేరు కుటుంబాలుగా లెక్కిస్తారు. ఇంట్లో నిర్ణయాలు తీసుకొనే వ్యక్తిని కుటుంబ యజమానిగా నమోదు చేయాలి.ఈసారి మొదటగా డిజిటల్ విధానంలో ప్రజలు తమ వ్యక్తిగత కుటుంబ వివరాలు ఎవరికి వారే నేరుగా పోర్టల్ నందు నమోదు చేసుకోవచ్చును. ఏప్రిల్ నెల 16 వ తేది నుండి 30 వ తేది వరకు



**se.census.ap.gov.in** అనే పోర్టల్లో నమోదు చేసుకోవచ్చును. ఇంటి కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరి మొబైల్ నెంబరు ద్వారా పోర్టల్ లో లాగిన్ కావాలి. మొబైల్ లో క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చును. పోర్టల్ నందు మొత్తం 33 ప్రశ్నలు ఉంటాయి. ఆ వివరాలన్నీ నమోదు చేసిన తర్వాత మొబైల్ కు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడీ వస్తుంది. ఈ ఐడి ని మే 1 నుండి 30 వరకు ఇంటికి వచ్చే గణికులకు (ఎన్యుమటర్స్ కు ఇవ్వవలసి ఉంటుంది. వారు వివరాలు పరిశీలించి ప్రభుత్వానికి సమర్పించాక నమోదు అవుతాయి. పోర్టల్ నందు వ్యక్తిగత నమోదు సమయంలో ఎవరైనా ఒకవేళ వివరాలు పొరపాటుగా నమోదు చేస్తే ఎన్యుమటర్స్ ఇంటికి వచ్చినపుడు చెప్పి సరిచేయించుకోవచ్చును. ఇళ్ళు లేని సంచార జాతుల వివరాలు వచ్చే ఏడాది ఫిబ్రవరి లో చివరిరోజు రాత్రి దేశమంతటా సేకరించి నమోదు చేస్తారు అని తెలిపారు.

**పంటల కొనుగోలుకేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ**

# రైతు సంఘం నిరసన

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్13, (ప్రభాతవార్త):** జొన్న,మొక్కజొన్న పంటలకు తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయము వద్ద లేనిపక్షంలో తమ ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. వ్యవసాయ శాఖ వారి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని క్షేత్రస్థాయిలో పర్యటించకుండా కార్యాలయాల్లోనే నివేదికలు తయారు చేస్తున్నారని కొనుగోలు కేంద్రాల ద్వారా




నిరసన చేపట్టారు.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ, జొన్న మొక్కజొన్న పంటలకు కనీస మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రైతులు పంటలను అమ్ముకోవాలని వారు సూచిస్తున్నారని కానీ ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని రైతుల వద్దకు వెళ్లి విచారిస్తే అసలు సంగతి తెలుస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

**కళాశాల అభివృద్ధికి విద్యార్థులు సూచనలను కూడా పరిగణలోకి తీసుకుంటా : కాళహస్తి సత్యనారాయణ**

**పెదనందిపాడు ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :** పెదనందిపాడు ఆర్ట్స్ సైన్స్ కళాశాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న కళాశాల పాలకవర్గ అధ్యక్షులు విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ సోమవారం కళాశాలలో అందుతున్న విద్య, బోధనా విధానాలు, సదుపాయాలపై ఆయన విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలు, సూచనలు శ్రద్ధగా విన్న ఆయన, మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కళాశాలకు మంచి పేరు తీసుకురావడంలో విద్యార్థుల పాత్ర



కీలకమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపగా, కళాశాల అభివృద్ధికి అధ్యక్షుడు చూపుతున్న శ్రద్ధపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా నంది స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు, సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చారు. కళాశాల విద్యార్థులను ఉన్నత శిఖరం లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# తెనాలి,రేపల్లె డివిజన్ లంక గ్రామాల్లో "బిఎస్ యన్ఎల్" ఫైబర్నెట్ సేవలు

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్13,(ప్రభాతవార్త):** తెనాలి మరియు రేపల్లె డివిజన్లలో ని లంక గ్రామాల్లో మరియు కొల్లూరు మండల పరిధిలోని లంక గ్రామాల్లో అతి తక్కువ ధరతో, హై స్పీడ్




బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు మరియు ఉచిత కాలింగ్,టీవీ చానళ్లు ఓటిటి సదుపాయం కల్పించటం జరిగిందని,కావున తెనాలి మరియు రేపల్లె పరిసర ప్రాంతాలలోని ,లంక గ్రామాలైన ఈపూరులంక ,పోతర్లంక , గాజులంక మరియు చింతల్లంక,ఇతర లంక గ్రామాల్లో ఈఫైబర్ నెట్ సదుపాయమును వినియోగించుకోవలసిందిగా, బిఎస్ఎన్ఎల్ తెనాలి డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్)ఆకవరపు శ్రీనివాసరావు,ఒక ప్రకటనలో తెలిపారు.అంతే కాకుండా మీ పాత ల్యాండ్ లైన్ నెంబర్ కూడా పొందే సదుపాయం కూడా కలదని,కావున ఫైబర్నెట్ కనెక్షన్ కావలసిన వారు బియస్ యన్ యల్ టోల్ ఫ్రీ నెంబర్ 18004444 గానీ 9490955387 సంప్రదించాలన్నారు.

# గీతాంజలి కుటుంబానికి అండగా ఉంటాం

**మాజీ ఎమ్మెల్యే శివకుమార్**

**తెనాలి టౌన్ ఏప్రిల్13,(ప్రభాతవార్త):** సోషల్ మీడియా ట్రోలింగ్‌లతో మనస్థాపానికి గురై గత రెండేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్న తెనాలి పట్టణానికి చెందిన గొల్తి గీతాంజలి కుటుంబానికి,ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం గీతాంజలి భర్త పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. గతంలో మాజీ



ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇచ్చిన మాట ప్రకారం, సోమవారం తెనాలి వచ్చిన వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి,మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సమక్షంలో,దివంగత గొల్తి గీతాంజలి పిల్లల భవిష్యత్ అవసరాల నిమిత్తం, గీతాంజలి భర్త, పిల్లలకు రు. 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ ప్రముఖులు మరియు తెనాలి నియోజకవర్గ వైసీపీ పార్టీ నాయకులు,వైసీపీ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# జనగనణ పై ఎన్యూమరేటర్లకు శిక్షణ : ఎంపీడీఓ

**తెనాలి టౌన్ ఏప్రిల్13(ప్రభాతవార్త):** జనగనణ2027 నిర్వహణలో భాగంగా, జనగణన నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఫీల్డ్ ట్రైనర్స్ ద్వారా ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్లకు జన గణన సాధనాల వినియోగంపై మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెనాలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అత్తోట దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్



కార్యాలయంలో ఏప్రియల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మూడు విడత లుగా ,నిర్వహించబడుతుందని,ఈశిక్షణలో ఎన్యూమరేటర్లకు జనగనణ సాధనాల వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు.

# జడ్పీ చైర్మన్ కత్తెర దంపతుల ఆధ్వర్యంలో బిఆర్.అంబేద్కర్ చలన చిత్రప్రదర్శన

**తెనాలి టౌన్,ఏప్రిల్13,(ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా,ఏప్రిల్14 మంగళవారం,తెనాలి పట్టణంలోని హోటల్ ప్రిన్సెస్ నందు,డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవితచరిత్ర ఆధారంగా రూపొందించిన చలనచిత్ర ప్రదర్శన నిర్వ హించడం జరుగు తుందని, నిర్వాహకులు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా,కత్తెర సురేష్ కుమార్ దంపతులు పేర్కొన్నారు.ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్



బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈచిత్రప్రదర్శన ఏర్పాటుచేసినట్టు,ఆలూరి సుందర రామయ్య నిర్మాణంలో,దిలీప్ రాజా దర్శకత్వంలో రూపొందించిన అంబేద్కర్ చలనచిత్రాన్ని, గాంధీచౌక్ లోని హోటల్ ప్రిన్స్ లో మధ్యాహ్నం 3 గంటలకు ప్రదర్శించటం జరుగుతుందని తెలిపారు.అంబేద్కర్ జీవితంలో ముఖ్య ఘట్టాలను ఈ చిత్రంలో చూపించారని,అంబేద్కర్ అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

